

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,4 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## రాష్ట్రవ్యాప్తంగా ఆర్.డబ్ల్యూ.ఎస్. కాంట్రాక్టర్లు

# పనులు నిలుపుదల

- రూ.600 కోట్ల బకాయిలు తక్షణం విడుదల చేయండి
- ముందుగా వచ్చిన బిల్లులకు ముందు చెల్లించండి
- ఒకే సంస్థకు పెద్ద మొత్తాల్లో చెల్లింపులా
- నేడు విడుదలైన రూ.150 కోట్లు ముందుగా బిల్లులు సమర్పించిన కాంట్రాక్టర్లకు, చిన్నవారికే ఇవ్వాలి
- నవ్యాంధ్ర ఆర్.డబ్ల్యూ.ఎస్. కాంట్రాక్టర్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయాలు..

ముఖ్యమంత్రి చంద్రబాబు,
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు వేడుకోలు






**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేసి ఏళ్ళు గడుస్తున్న ఆర్.డబ్ల్యూ.ఎస్. కాంట్రాక్టర్స్‌కు రావాలసిన రూ.600 కోట్ల బకాయి బిల్లులు ప్రభుత్వం నుంచి విడుదల కావడంలేదని, తక్షణం చెల్లించికాంట్రాక్టర్లు,వారిపైఆధారపడిన కుటుంబాలను అదుకోవాలని నవ్యాంధ్ర ఆర్.డబ్ల్యూ.ఎస్. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రవికుమార్ రెడ్డి, అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి కె.శ్రీనివాసప్రసాద్‌లు కోరారు.కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్‌లోగల ఓ ప్రైవేటు హెూటల్లో నవ్యాంధ్ర ఆర్.డబ్ల్యూ.ఎస్. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం బుధవారం జరిగింది. ప్రెసిడెంట్ కె.రామలింగరాజు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన నవ్యాంధ్ర ఆర్.డబ్ల్యూ.ఎస్. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వారి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అదే విధంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై చర్చించడంతోపాటు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే గతజనరల్‌బాడీ సమావేశంలో నిర్ణయించినట్లు పనులను ఈనెల 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆర్.డబ్ల్యూ.ఎస్. ద్వారా చేపట్టిన అన్ని పనులను నిలిపివేసినట్లు తెలియజేసారు. సమావేశం అనంతరంనవ్యాంధ్ర ఆర్.డబ్ల్యూ.ఎస్. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మీడియాసమావేశం నిర్వహించింది. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె.శ్రీనివాసప్రసాద్, ఉపాధ్యక్షులు వి.రవికుమార్ రెడ్డిలు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల్‌జీవిన్ మిషన్‌పనులకు సంబందించి కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉంచిన రూ.600కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసేవిధంగాచర్యలు చేపట్టాలని కోరారు. ఎం.ఎస్.ఎం.ఇ. క్రింద తమ గత 30 సంవత్సరాలుగా తమతో పాటు లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నామని నేడు వారందరికి పనులు లేక నానా అవస్తలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 95 శాతం పనులకు కొంత సొమ్ము వినియోగిస్తే 2000 పనులు ఉపయోగంలోకి వస్తాయన్నారు.

నేడు రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు బకాయిలు విడుదల చేసిందని, అవి చిన్నచిన్న కాంట్రాక్టర్ల బకాయిలు చెల్లించేవిధంగాచర్యలు చేపట్టాలని కోరారు. ఈమీడియా సమావేశంలో అసోసియేషన్ సెక్రటరీలు ఎన్.వి.ఆర్.కె.రాజు, బి.శేషగిరిరావు, ట్రెజరర్ కె.బాలకృష్ణ,జాయింట్ సెక్రటరీ కె.తిరుమల రావు, ఉపాధ్యక్షులు కె.మధుకుమార్, అడ్వైజర్ రామకృష్ణ, లోకం వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కంపెనీల తీరుపై

# మంత్రి సుభాష్ అసహనం

- కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి
- స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి
- కలెక్టర్, కార్పొరేట్, ప్రజా ప్రతినిధుల సమీక్ష సమావేశంలో మంత్రి సుభాష్



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కార్పొరేట్ కంపెనీలు అవలంబిస్తున్న తీరుపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అసహనం వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతల పట్లచొరవతీసుకోవాలని, ఆయా కంపెనీలో స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి సుభాష్ పాల్గొని సి.ఎస్.ఆర్. నిధులు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి4 కార్యక్రమాలపై ఉన్నదాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ చమురు సహజ వాయువుల నిక్షేపాలను వెలికి తీస్తున్న ఓఎన్జిసి, గెయిల్, వేదాంత చమురుసంస్థలు తాము కార్య కలాపాలు నిర్వహిస్తున్నబోరుబావులకు కేంద్రీకృత పైప్‌లైన్ కేంద్రాలకు వెళ్లే రహదారులలో భారీ వాహనాలు సంచరించేలా వంతెనలు నిర్మాణ నిర్వహణవ్యయాన్ని ప్రాజెక్ట్ వ్యయంలో కేటాయించాలని సుభాష్ చమురు సంస్థల ప్రతినిధులకు సూచించారు. గత రెండు సంవత్సరాలుగా కార్పొరేట్ సామాజిక భద్రత కింద కేటాయించిన నిధుల వినియోగం రోడ్ల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో చమురు సంస్థలు తమ కార్యకలాపాలు స్థానికంగా నిర్వహించి లాభాలను అర్జిస్తున్నప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని స్పష్టం చేశారు. చమురు సంస్థలు ఈ ప్రాంత ప్రజానీకం

- తరువాయి 2లో..

## 'అటవీ' అభ్యంతరాలతో నిలిచిపోయిన

# రహదారులు పూర్తి చేయాలి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వినతి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రిజర్వు ఫారెస్ట్, అభయారణ్యం పరిధిలో గిరిజన గ్రామాల మధ్య రహదారులు నిర్మాణం అటవీ శాఖ అభ్యంతరాల వల్ల నిలిచిపోతున్నాయని, వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎంపవన్‌కళ్యాణ్,అటవీశాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిని అమరావతి సెక్రటేరియట్‌లో కలసి, ఈ మేరకు వినతి పత్రాలు సమర్పించినట్లు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు బుధవారం విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా అభయారణ్యాల గుండా వెళ్ళవలసిన రహదారుల నిర్మాణం అటవీశాఖ అధికారులు రహదారి నిర్మాణాలు జరుగకుండా ఆపుచేశారన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనగ్రామాల్లోమౌలిక సదుపాయాలు కల్పించవచ్చునని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ శాఖ రహదారులు,గిరిజనసంక్షేమశాఖ రహదారులు, అటవీశాఖఅధికారులుఆపుచేసినరహదార్ల వివరాలు, అటవీహక్కుల చట్టం కాపీలు మంత్రికి అందచేసారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనసంక్షేమశాఖ, పంచాయతీ రాజ్ నిర్వహణలో ఉన్న రహదారులు కొన్ని రిజర్వు ఫారెస్ట్ మీదుగా అభయారణ్యంలో గిరిజన గ్రామాలకు వెళ్ళవలసి ఉందన్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో కొన్ని గ్రామ కంఠం భూములు ఉన్నాయని, మరికొన్ని గిరిజనులు సాగు చేసుకునే భూములు సెటిల్మెంట్ పట్టాలు కలిగి ఉన్నాయన్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో కొన్ని బంజరు భూములు ఉన్నాయని, ఈభూములు గిరిజనులు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. అయితే మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ అటవీశాఖ అధికారులు అభ్యంతరాలు రహదారులు నిర్మాణం పనులను నిలుపుదల

- తరువాయి 2లో..

# అవంతీనగర్ ముంగిట...ముత్యాల ముగ్గులు

**ముగ్గుల పోటీలోఉత్సాహంగా పాల్గొన్న మహిళలు...**

**అద్భుతంగా సాగిన తోలుబొమ్మలాట....**



**కాకినాడ రూరల్:**ముత్యాల ముగ్గుల పోటీలతో అవంతీ నగర్ గణపతి మండపం ఆవరణ కళకళాడింది. మహి ళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని చక్కని ముగ్గులు వేశారు. ఒకరిని మించి మరొకరు అద్భుతంగా ముగ్గులు వేయడం విశేషం. అనంతరం కరప నుంచి వచ్చిన శ్రీ కనక దుర్గా తోలు బొమ్మలాట కళాబృందం ఆడిన సుందరకాండ ఘట్టం ఆద్యంతం రసవత్తరంగా సాగింది. అహుతులను అలరిం చింది. అంతరించి పోతున్న తోలుబొమ్మలాట కళను ఇంకా బతికే ఉందని చాటి చెబుతూ ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవ కమిటీని అందరూ అభినందించారు. ఎవరైనా గణపతి ఉత్సవాలు,దేవి నవరాత్రి ఉత్సవాలు, ఇంకా సంకురాత్రి సంబరాలు, వన భోజనాల సమయంలో తోలుబొమ్మలాట కళను ఆదరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. కళల పై అభిమానం ఉన్నవాళ్లు 99499 89240, 90632 53911 నంబర్లకు ఫోన్ చేయాలని కళాబృందం సభ్యులు కోరుతున్నారు.మహిళల నిత్య స్తోత్ర పారాయణాలతో గణపతి మండపం ఆధ్యాత్మిక వైభవంతో నిండిపో యింది. నవరాత్రులు మొదలైన దగ్గర నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో వారు వచ్చి, ఎంతో భక్తి శ్రద్ధలతో విధిగా పారాయణం చేస్తున్నారు. ఆ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా కాలనీలో ఉండే లా వారు చేసిన ప్రార్థనలపై సర్వత్రా హర్షతిరేఖలు వ్యక్తమవుతున్నాయి. గణనాథునికి మండపంలో జరిగే నిత్య పూజల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధ వారం కొంచ వీరాస్వామి దంపతులు, ఇమ్మంది చక్రధర రవికు మార్ దంపతులు, ఉద్దండం వెంకటేశ్వర రావు దంపతులు పూజలో పాల్గొన్నారు.ముగ్గుల పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రకటిం చారు. పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి కన్సొలేషన్ బహుమతులను ఉత్సవ కమిటీ అందించింది.గణపతి మండపం ఆవరణ అంతా రంగవల్లు లతో నిండిపోయింది.ఎప్పటిలాగే అవంతీనగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు భారీ ఏర్పాట్లు చేయడం విశేషం. గణపతి మండపంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను దిగ్విజ యం చేస్తున్న కాలనీవాసులను, గణపతి కమిటీని అందరూ అభినందిస్తున్నారు.

# ఘనంగా నల్లా పవన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



అమలాపురం, మేజర్ న్యూస్ : భాతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నల్లా చారిటబుల్ ట్రస్ట్ అధినేత నల్లా పవన్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు అమలాపురంలోని ఆయన నివాసం వద్ద బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కిమ్స్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వాళ్లకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం లో పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు 150 మందికి భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, ఉమెన్ కాండిడేట్ మాస్టర్ గోలి సంధ్య పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించి మరియు ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లా పవన్ ను ఘనంగా శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతలో ఉత్తేజం కలిగించే దిశగా నల్లా పవన్ కృషి చేస్తున్నారన్నారు. పార్టీకి ఇలాంటి నాయకులు దక్కడం గర్వకారణం అని అన్నారు. అలాగే, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. నల్లా పవన్‌కి పుష్పగుచ్చాలు అందించి, దీర్ఘాయుష్షు మరియు విజయవంతమైన రాజకీయ జీవితం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం నిరు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిథులకు నల్లా పవన్ మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టీడీపీ నాయకులు గంధం పల్లంరాజు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంచిపల్లి అబ్బులు, వైసీపీ రాష్ట్ర నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, యాళ్ల సతీష్, ఛాంబర్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, ప్రముఖ న్యాయవాదులు నల్లా ప్రభాకర్ రావు, నల్లా సురేష్, మాకిరెడ్డి మనోజ్, బీజేపీ జిల్లా శ్రేణులు, కుటుంబ సభ్యులు నల్లా విష్ణు మూర్తి, నల్లా అజయ్, నల్లా సంజయ్, అరిగెల నాని, గోకరకొండ గంగన్న స్వామి, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, బీజేపీ పార్టీ జిల్లా నేతలు, రాష్ట్ర నేతలు, జనసేన పార్టీ నేతలు, టీడీపీ పార్టీ నేతలు, వైసీపీ నేతలు, అన్ని పార్టీలలో ఉన్న అభిమానులు, బంధువులు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నష్టాల ఊబిలోకి మారిన ఆక్వా పరిశ్రమను ఆదుకోకుంటే క్రాఫ్ హాలిడే ప్రకటిస్తాం

**- విద్యుత్తు రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్..**
**- విద్యుత్తు అధికారులతో ఆవేదన వెళ్లగక్కిన ఆక్వా రైతులు..**
**- అన్ని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎస్ఈ హామీ..**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** నష్టాల ఊబిలోకి మారిన ఆక్వా పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోకుంటే అవసరమైతే ఆక్వా క్రాఫ్ హాలిడే ప్రకటిస్తామని ఆక్వా రైతులు తేల్చిచెప్పారు.. నాణ్యమైన విద్యుత్తు ఇవ్వకపోగా స్మార్ట్ మీటర్లు పేరుతో మరో ఇబ్బంది తప్పేటట్టు లేదని, ఇప్పటికే ట్రంప్ సుంకాల దెబ్బ, తెగుళ్లు, ఎక్స్‌పోర్టర్స్ మోసాలు ఇలా అనేక సమస్యలతో ఆక్వా రైతాంగం పరిస్థితి కోలుకోలేని స్థితిలోకి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్రంగా నష్టపోయి ఆక్వా పరిశ్రమ అధఃపాతాళానికి వెళ్లేలా పరిస్థితి మారిందని విద్యుత్తు శాఖ అధికారులకు రైతులు తెలిపారు.. అమలాపురం క్షత్రియ కళ్యాణ మండపం వద్ద బుధవారం ఆక్వా రైతులతో విద్యుత్తు శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్ఈ రాజేశ్వరి, డీఈ అన్నవరం తదితర అధికారులు హాజరై రైతులతో చర్చించారు. దీనికి రైతుల నుంచి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కారానిక కృషిచేస్తానని హామీ ఇచ్చారు..టర్న్‌కీ ఆమోదం కొంత వరకు ఊరటనిస్తోంది...ఆక్వా చెరువుల వద్ద విద్యుత్తు వినియోగంకు స్పెషల్ లైన్‌కాస్ట్ (ఎస్పీఎల్) చార్జీలు విపరీతమైన రూ.ఆరు లక్షలు, పదిలక్షలు, ఏడు లక్షలు అంటూ ఎస్టిమేషన్ వేసి ఇవ్వడం జరిగేదని, అయితే టర్న్ కీ పద్ధతిలో రైతులే నేరుగా ట్రాన్స్‌ఫార్మలు, ఇతర విద్యుత్తు సామాగ్రి ఎస్టిమేట్ వాల్యూకు పదిశాతం చెల్లించి మిగిలిన బయట కొనుగోలు చేయడం ద్వారా ఎస్టిమేషన్ కాస్ట్ తగ్గుతుందని దీనికి ఎస్ఈ అంగీకరించడం పై రైతులకు కొంత ఉపశమనం కలుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఆక్వా ఫెడరేషన్ సలహాదారుడు త్సవటపల్లి నాగభూషణం, కోనసీమ జిల్లా మాజీ అధ్యక్షులు రుద్రరాజు నానీరాజు, ఫీడ్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి రమేష్‌రాజు, కోనసీమ ఆక్వా నూతన కార్యదర్శి చవటపల్లి మణికుమార్, బసవా మురళి, మేడిద శంకరం, మోటూరి నాని, శ్రీనురాజు, సత్తి శ్రీను, తోరం రాము, నంద్యాల సురేంద్ర, కాకిలేటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కంపెనీల తీరుపై మంత్రి సుభాష్ అసహనం

మొదటిపేజి తరువాయి

శ్రేయస్సును కోరి ఏ ఒక్క అభివృద్ధి చేయని నేపథ్యంలో ప్రజానీకం పూర్తి అసంతృప్తిగా ఉందని తెలిపారు. అదేవిధంగా రహదారులు భారీ వాహనాలు మూలంగా పూర్తిగా చెడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తొలుతగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కంపెనీల వారీగా గత రెండు సంవత్సరాల కాలంలో సి.ఎస్.ఆర్. కింద మంజూరు చేసిన నిధులు, వాటి వినియోగంపై సమీక్షించారు. కార్పొరేట్ కంపెనీలు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని అన్నారు. ఈ సందర్భంగా రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులతో సిఎస్ఆర్ నిధులు, స్థానిక ప్రాంత అభివృద్ధిపై కంపెనీల కార్యనిర్వహక సంచాలకులు(ఈడీ)తో నిర్వహించడానికి పలుమార్లు సమాచారం అందించినప్పటికీ కంపెనీల ఈడీలు అంతగా ఆసక్తి చూపడం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో సురక్షిత సరఫరా కొరకు 5 కోట్లతో ప్రాజెక్టు ప్రతిపాదించడం జరిగిందని నిధులు కేటాయించి పనులు ప్రారంభించలేదనీ తెలుపగా ఓఎన్జిసి సీజీఎం కె.వి.కె.రాజు త్వరలో ప్రాజెక్టు ప్రారంభిస్తామని సమాధానమిచ్చారు. ఈ ప్రాంత అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు వంతెనలు నిర్మించిందని ఈ రోడ్లపై చమురు కంపెనీల భారీవాహనాలతో తిరగడం వల్ల వంతెనలు పూర్తిగా బలహీనమయ్యాయని ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి స్థానికంగా నెలకొందన్నారు. లూజ్ సాయల్ వల్ల రోడ్లు పూర్తిగా బలహీనంగా మారాయని కంపెనీలు తమ ప్రాజెక్టు వ్యయంలో రోడ్లు వంతెనల నిర్మాణవ్యయాన్ని చేర్చి నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బోరు బావులు తవుచున్నచోట్ల నీటి పర్యావరణ వాయు కాలుష్యాలు వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నా యని ఈ అంశంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్రాంత వంతెనలు, రోడ్లు కంపెనీల రిగ్గులతో కూడిన భారీ వాహనాల రాకపోకలకు అనువుగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పునరుద్ఘాటించారు. పాసర్లపూడి సంఘటన మూలంగా నష్ట పోయిన పొలాలకు సంబంధించి మూడు పంటల నష్టపరిహారాన్ని అందించాలని, త్రాగునీటిని కలుషితం కాకుండా చర్యలు తీసు కోవాలన్నారు. సి.ఎస్.ఆర్. కింద ఏడాదికి కనీసం 100 కోట్లు కేటాయించాలని సూచించారు. నగరానికి సంబంధించి 12 డిమాండ్లను పరిష్కరించాలని గెయిల్ కంపెనీకు సూచించారు. కొన్ని కంపెనీల వారు నేరుగా గ్రామపంచాయతీ అభీష్టానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ వారి ద్వారా ప్రతిపాదనలు పంపకుండానే నిధులు మంజూరు చేయడం సబబు కాదని, ప్రతి ప్రతిపాదన నేరుగా జిల్లా కలెక్టర్ నుండి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ప్రతి అంశాన్ని స్థానిక ప్రజా ప్రతినిధి (ఎమ్మెల్యే) దృష్టికి తేవాలని వారు సూచించారు. కరవాక గ్రామంలో మత్స్యకారులకు వలలు సరఫరా చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు అందించలేదన్నారు. రూ.5.25 కోట్లు ప్రతిపాదనలు కంపెనీలకు అందించినప్పటికీ అవి ఉన్నత స్థాయికి మంజూరు నిమిత్తం చేరడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 550 బోరు బావులకు వెళ్లే రోడ్లకు మ్యాపింగ్ చేస్తూ, బ్రిటిష్ కాలం నాటి వంతెనలు బలహీనపడిన చోట్ల పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సి.ఎస్.ఆర్. కింద కేవలం సంక్షేమం విద్యా వసతులకు మాత్రమే అంతంత మాత్రమే కేటాయిస్తున్నారన్నారు. అక్టోబర్ మొదటి వారంలో నిర్వహించే సమన్వయ సమావేశానికి తప్పనిసరిగా కంపెనీలు కార్యనిర్వాహక సంచాలకులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆనందరావు, బండారు సత్యానందరావు, గిడ్డి సత్యనారాయణ, సునీల్ కుమార్, ఓఎన్జిసి కాకినాడ మంజుందార్ జిఎం, ఓఎన్‌జిసి రాజమండ్రి గెయిల్ ప్రతినిధులు ప్రభాకర్, రావు వేదాంత, సి.ఎస్.ఆర్. ప్రతినిధి సుమన్ దేవ్, సిపిఓ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'అటవీ' అభ్యంతరాలతో నిలిచిపోయిన రహదారులు పూర్తి చేయాలి

మొదటిపేజి తరువాయి

చేస్తున్నారన్నారు. దీనివల్ల గిరిజన గ్రామాలకు సరైన రహదారులు లేక పలు ఇబ్బందులకు గురవుతున్నారని, కొన్ని గ్రామాల నుండి అనారోగ్య పరిస్థితులు ఉన్న సమయంలో ఆసుపత్రికి రావడానికి గిరిజనులు డోలి మూతలు తప్పడం లేదని ఆయన వివరించారు. కాగా 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్ అభయారణ్యంలో గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అనుమతి ఉందన్నారు. రంపచోడవరం మండలం పందిరి మామిడి నుండి వయా కోటమీదుగా చవిటి దిబ్బల రహదారిలో భీమవరం నుండి నరసాపురం వరకు రహదారి పనిని అటవీశాఖ అధికారులు నిలుపుదల చేశారని అలాగే మారేడుమిల్లి మండలం వేటుకూరు గ్రామం నుండి తాడేపల్లి శివారు మద్దివీడు వరకు రహదారి పనులు నిలుపుదల చేశారన్నారు. అదేవిధంగా వై.రామవరం మండలం పాతకోట గుర్తేడు, దారగడ్డ, కానివాడ గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామాల నుండి మండల కేంద్రం వై.రామవరం వెళ్లాలంటే సుమారు 170 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. అలాగే వై.రామవరం మండలం యార్లగడ్డ గ్రామం నుండి మఠం భీమవరం మీదుగా పోతవరం వరకు సుమారు 20 సంవత్సరాల క్రితం రహదారి పనులు ప్రారంభిస్తే అటవీ శాఖ అధికారులు అభ్యంతరాలతో పనులు నిలిపివేశారని తెలిపారు. వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర విజ్ఞప్తి చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఐడియా స్పార్క్ 2025

**- స్టార్టప్‌లు, ప్రోటోటైప్‌లు & ఆవిష్కరణల ప్రదర్శన**



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయంలోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఇడిసి) ఆధ్వర్యంలో ఐడియా స్పార్క్ 2025 విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులు, పూర్వ విద్యార్థులు మరియు బాహ్య స్టార్టప్‌లను ఒకచోట చేర్చి, వారి సృజనాత్మక ఆలోచనలు, ప్రోటోటైప్‌లు, ఉత్పత్తులు మరియు ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్‌లను ప్రదర్శించే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మొత్తం 42 స్టాల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో 3 బాహ్య స్టార్టప్‌లు, 6 పూర్వ విద్యార్థుల స్టార్టప్‌లు మరియు 31 విద్యార్థుల నేతృత్వంలోని ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. ఈ స్టాల్స్ సృజనాత్మకత, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత స్ఫూర్తిని ప్రదర్శించాయి, ఇవి ఫ్యాకల్టీ, పరిశ్రమ అతిథులు మరియు సందర్శకుల నుంచి ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా" శ్రీనివాస్ రెడ్డి,, వైస్ ఛాన్సలర్ ఎమ్.శ్రీనివాస్ మరియు ప్రో వైస్ ఛాన్సలర్లు డా. రమేష్ అధిరెడ్డి, డా. రామ శ్రీ, డీన్స్, మరియు ఫ్యాకల్టీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఐడియా స్పార్క్ 2025లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఆదిత్య విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల స్టార్టప్ "స్పీడ్‌కాపీ" లాంచ్. స్పీడ్‌కాపీ 2023లో ఒక ఆలోచనగా ప్రారంభమై, 2024లో కంపెనీగా నమోదు చేయబడింది మరియు ఈ కార్యక్రమంలో అధికారిక వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్‌ను లాంచ్ చేయడం ద్వారా మరో మైలురాయిని సాధించింది. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు విద్యార్థులు మరియు ప్రొఫెషనల్స్ కోసం వేగవంతమైన, సరసమైన మరియు అధిక నాణ్యత కలిగిన ప్రింటింగ్ మరియు బైండింగ్ సొల్యూషన్స్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, గౌరవనీయులు ఇడిసి విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రోత్సహించడమే కాకుండా, స్పీడ్‌కాపీ వంటి పూర్వ విద్యార్థుల స్టార్టప్‌లకు తమ వెంచర్‌లను విస్తరించే అవకాశం కల్పించేందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమం గౌరవనీయులు స్టాల్స్‌ను సందర్శించి, విద్యార్థి ఆవిష్కర్తలు మరియు స్టార్టప్ స్థాపకులతో ముచ్చటించి పలు సందేహాలను నివృత్తి చేయడం సలహాలు సూచనలు ఇవ్వడంతో కార్యక్రమం విజ్ఞానదాయకంగా ముగిసింది.

# నేత్రదానం చేయడం వలన ఇద్దరికి కంటిచూపు ప్రసాదించవచ్చు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** 40వ జాతీయ అంధత్వ నివారణ పక్షోత్సవాల సందర్భంగా బుధవారం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.ఉమ మహేశ్వరి ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి నుండి గుర్రాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, కంటి యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి, నేత్రదాన కరపత్రాలు, ప్రతిజ్ఞ పత్రాలను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా.వి.శ్రీవిద్య మాట్లాడుతూ నేత్రదానం చేయడం వలన ఇద్దరికి కంటిచూపును ప్రసాదించవచ్చునని,తెలియజేశారు. కార్నియా దెబ్బతినడం, దెబ్బతగలడం వలన మరియు జన్యుపరమైన వ్యాధుల వలన కార్నియాకు వివిధ రకాల వ్యాధులు సంక్రమించవచ్చునని, వాటిపట్ల శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్.మానస, డా.ఎ.శ్రీనివాస్, హెడ్ సిస్టర్ రమాదేవి, ఫార్మసిస్ట్ కమలకుమారి,రాజా,జగపతి, పాల్గొన్నారు.

# గ్రామాలలో షెడ్లు పూర్తిస్థాయి నిర్వహణలో ఉండాలి

**- జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వివివిఎస్.లక్ష్మణరావు**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గ్రామాలలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల షెడ్లు పూర్తిస్థాయి నిర్వహణలో ఉండాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వి వి వి ఎస్ లక్ష్మణరావు అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసి అనంతరం గండేపల్లి లో ఉన్న తడి చెత్త పొడి చెత్త ద్వారా సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులు అన్ని బాగున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు.గండేపల్లి మండలంలో అన్ని గ్రామాలలోనూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు షెడ్లు పూర్తిస్థాయి నిర్వహణలో ఉండాలని ఎంపీడీవో చంద్రరావుకు సూచించారు.ఈ కార్యక్రమము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.చంద్రరావు, మరియు కార్యాలయ సిబ్బంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతి కార్యదర్శి వి.ఆర్.ఫణీంద్ర కుమార్ పంచాయతీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదమరిస్తే ప్రమాదమే

**- పట్టించుకోని విద్యుత్ అధికారులు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పాత రామాలయం వీధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది.వర్షాలు విరివిగా కురుస్తుండడంతో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు,ఇతర మొక్కల తీగలు ఏపుగా కరెంట్ వైర్లను అల్లుకున్నాయి.ప్రజలు,నివాసులు వివిధ పనుల నిమిత్తం ఈ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే రాకపోకలు సాగిస్తున్నారు.మొక్కలు ఎక్కువగా పెరగడంతో కొమ్మలు కరెంట్ వైర్లకు తాకుతూ రోడ్డుపైకి వాలిపోయాయి.దీంతో మొక్కలకు విద్యుత్ సరఫరా అయ్యి ప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదు. ప్రమాదకరంగాఉండటంతో అటువైపు వెళ్లే ప్రజలు,స్థానిక నివాసులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నెల్లిమట్ల, మారేడుబాక గ్రామల్లో రైతు సదస్సు, పొలం పిలుస్తోంది కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** నెల్లిమెట్ల మారేడుబాక గ్రామంలో రైతు సదస్సు, పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పి.చక్రధర్ మాట్లాడుతూ రైతులందరు సేంద్రీయ వ్యవసాయం చెయ్యాలని తద్వారా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు పొందడానికి అవకాశం ఉంటుందని తద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోడానికి వీలు అవుతుందని తెలియచేశారు. అలాగే ఆరోగ్యకరమైన నేలను పర్యావరణ వ్యవస్థలను కాపాడుకోవచ్చు అన్నారు.ప్రతి రైతు వేసిన అన్నీ పంటలకు పంట నమోదు చేయించుకోవలని, 90% సబ్సిడీలో వరి విత్తనాలు పొందాలన్నా, పంట రుణాలు తీసుకోవాలన్నా, ధాన్యం కొనుగోలు కేంద్రాలకి ధాన్యం అమ్ముకోవాలన్నా తప్పకుండ పంట నమోదు అయ్యి ఉండాలనీ తెలియజేసారు.వ్యవసాయ యంత్రాలు కావాల్సిన రైతు లు గ్రామ వ్యవసాయ సహాయకునికి పేర్లు ఇవ్వల్సిందిగా ఆయన తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమల్లో మారేడుబాక సర్పంచ్ ఆదిరాజు, పెసా ఉప సర్పంచ్ నరసింహ, నెల్లిమట్ల పెసా కార్యదర్శి ఈక కౌసల్య, విఆర్వోనానాజీ, కార్యదర్శి శ్యామ్ కుమార్, వివిఎలు భరద్వాజ్, రవితేజ, టాటా ట్రస్ట్ సిబ్బంది నారాయణ, ప్రమీల, ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది నాగరాజు, రామస్వామి, రైతులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులకు మైండ్ పని చేయకపోతే హాస్పిటల్‌లో చేరండి




**- సూపర్ సిక్స్.. సూపర్ హిట్ ..**

**- ఎమ్మెల్యే శిరీష భాస్కర్**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** వైసిపి నాయకులకు మైండ్ పని చేయకపోతే హాస్పిటల్‌లో చేరాలని రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యులు మిరియాల శిరీష భాస్కర్ అన్నారు. బుధవారంరాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభకు ఆమె ముఖ్యఅదిగా పాల్గొన్నారు. తొలితగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్కు మహిళలు ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యే పై పూలవర్షం కురిపించారు. ఎమ్మెల్యే శిరీష భాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నికల్లో ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగింది అన్నారు. ముందుగా దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ బండ్లు ఫ్రీ, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ?1,000 పెన్షన్ పెంపు, గత ప్రభుత్వంలో 1000 పెంచాలంటే 5 ఏళ్లు పట్టిందని, పేదప్రజలు గిరిజనుల కోసం ఆలోచించే నాయకుడు ఎవరు, ప్రజలు మనోభావాలతో ఆడుకునే నాయకుడు ఎవరిని మీరే ఆలోచించాలని ఎమ్మెల్యే మహిళలనుప్రశ్నించారు. గతప్రభుత్వంలో కాంట్రాక్ట్ ఉద్యోగం చేసే వ్యక్తికుటుంబంలో వృధాప్య పెన్షన్ తొలగించడం జరిగిందని, ఈ ప్రాంతంలో పంట పండని ఐదు ఎకరాలు భూమి ఉంటే పెన్షన్ తొలగించారని అవన్నీ చంద్రబాబు దృష్టిలో పెట్టామని వీటి పై కార్యాచరణచేసి పెన్షన్లు పునరుద్ధరణ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ అన్నారు.

## నీలాద్రిరావుపేటలో పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని ఇదరికి ఆర్థిక సహకారం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో యాక్సిడెంట్ అయిన రెండు కుటుంబాలకు జనసేన పార్టీ ఆధ్వర్య ంలో జనసైనికులు ఆర్థిక సహకారం అందించారు. గ్రామానికి చెందిన గొంపు రాజు, అల్లి కృష్ణ ఇటీవలే ప్రమాదనికి గురవ్వడం తో ఇంటి దగ్గర ఉంటున్నారు.. విషయం తెలుసుకున్న జనసైనికులు నిన్న పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా రెండు కుటుంబాలకి నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో నీలాద్రి రావు పేట జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీపాద “ఆలయంలో ఆర్యవైశ్యులకు” అవకాశమివ్వండి...

**- పవన్ కళ్యాణ్ ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానం కమిటీలో ఫౌండర్స్ సేవా ట్రస్ట్ సభ్యులకు చోటు కల్పించాలని శ్రీపాద శ్రీ వల్లభ ఫౌండర్ సేవా ట్రస్ట్ సభ్యులు డిమాండ్ చేశారు. ఫౌండర్స్ సేవా ట్రస్ట్ సభ్యులు నివాసం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... 1982 సంవత్సరంలో శ్రీపాద శ్రీ వల్లభ ప్రథమ అవతారం ఫౌండర్స్ అయిన ఆర్య వైశ్యులు, బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఆలయం నిర్మించారని, దశలవారీగా ఆలయ అభివృద్ధి జరిగిందని, మహారాష్ట్రకు చెందిన సజ్జనగడ్డ రామస్వామి దత్తాత్రేయ ప్రథమ అవతారం మరాఠీలో ఉన్నది తెలుగులోకి అనువాదం చేసి 1989 సంవత్సరంలో ఆలయ పునర్నిర్మాణం చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పూర్వికుల ఆశయాలు వారి మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేసేందుకే ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయంలో నిత్య అన్నదానము, పూజలు, ఆలయానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఈ ట్రస్టు ఉపయోగపడుతుందని, ఆలయ కమిటీలో వైశ్యులకు స్థానం కల్పిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని, కానీ నేడు... వేరే వారి పేర్లు తెరమీదకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 2న ట్రస్ట్ 25/2025 న రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని, త్వరలో పవన్ కళ్యాణ్ ను కలుస్తామన్నారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం ఆలయ కమిటీలో చోటు కల్పించాలని కోరారు. కమిటీలో స్థానం కల్పించేందుకు అన్ని పార్టీల మద్దతు కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో... సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఫైండా శ్రీరామ్ మూర్తి, కార్య నిర్వాహక అధ్యక్షులు కుసుమంచి కామేశ్వరరావు, సెక్రటరీ ఫైండా సత్య రామన్న, ట్రెజరర్ కప్పల భాగ్యలక్ష్మి, ట్రస్ట్ సభ్యులు నాలం అనసూయ, బోడ మురళీకృష్ణ, కోట సత్య ధర్మరాజు, పెనుగొండ కొండలరావు, సాలగ్రామ పాపయ్య శాస్త్రి, ఫైండ రమాదేవి మల్యాల సత్యనారాయణ, ఫైండ ఎస్ వి.ఎం కేడిఆర్ దత్తు, చక్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం

## - జ్ఞానదీపాలను వెలిగించే మహనీయులకు వందనం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మన జీవితంలో తల్లిదండ్రుల తరువాత అత్యంత ప్రాధాన్యమైన స్థానాన్ని దక్కించుకున్నవారు ఉపాధ్యాయులు. వారు కేవలం పాఠ్యపుస్తకాల పాఠాలను నేర్పేవారు మాత్రమే కాదు, జీవన విలువలు, శ్రద్ధ, క్రమశిక్షణ, కరుణ, సేవా భావం వంటి లక్షణాలను మనలో నాటే దార్శనికులు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాము. భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప తాత్త్వికుడు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించడం మన దేశానికి గర్వకారణం.ఆయన “ఉపాధ్యాయ వృత్తి అనేది అత్యంత గౌరవనీయమైనది, సమాజ మార్పుకు పునాది” అని విశ్వసించారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. విద్యార్థుల కుతూహలాన్ని పెంచి, వారిలో సృజనాత్మకతను మేల్కొల్పి, భవిష్యత్తు పౌరులుగా తీర్చిదిద్దడం వారి కర్తవ్యం. నేటి సమాచార యుగంలో పుస్తకాలు, ఇంటర్నెట్ ఎన్నో విషయాలు అందించినా, వాటిని సరిగా ఉపయోగించుకునే జ్ఞానం మాత్రం గురువే ప్రసాదిస్తారు. “గురువు లేక జ్ఞానం లేదు – జ్ఞానం లేక వెలుగు లేదు” అని మన సంస్కృతి చెబుతుంది. అందుకే గురువును తల్లిదండ్రులతో సమానంగా పూజిస్తారు. మనకు బోధించిన ఒక్క మాట, ఒక్క ప్రేరణ కూడా జీవితాన్ని మార్చగల శక్తిని కలిగి ఉంటుంది. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి తన గురువులను స్మరించుకొని, వారికి కృతజ్ఞతలు తెలపాలి. ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం, వారి బోధనను ఆచరణలో పెట్టడం నిజమైన శ్రద్ధ. గురువుల త్యాగం వల్లే మనకు వెలుగు దక్కుతుందని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

–“ దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది” ...కొఠారి

అటువంటి భవిష్యత్ నిర్మాతలు ఉపాధ్యాయులు. సమాజంలో పేరు ప్రఖ్యాతులు గడించిన ప్రతి వారి జీవితం లోనూ వారిని ప్రభావితం చేసిన ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఉంటారు. ఉపాధ్యాయులు మన సమాజానికి జ్ఞాన దీపాలను వెలిగించే మహనీయులు.వారి సేవను స్మరించుకుంటూ, వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.అంకిత భావంతో తన విద్యార్థుల ఉన్నతికి శ్రమించే ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

# పిఠాపురంలో (చీట్) ఫండ్ కంపెనీ మోసం...

**- రెండు కోట్ల ముప్పై తొమ్మిది లక్షలకు టోకరా...**
**- శ్రీ సత్య శివాని చిట్ ఫండ్ కంపెనీ ప్రతినిధులు అరెస్ట్**
**- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణంలో చీటీల పేరుతో రూ. 2,39,00,000/- ( అక్షరాల రెండు కోట్ల 39 లక్షల రూపాయలు) లకు టోకరా వేసి సుమారు 94 మంది ఖాతాదారులను మోసం చేసిన కేసులో శ్రీ సత్య శివాని చిట్ ఫండ్ కంపెనీ ప్రతినిధులను అరెస్టు చేయడం జరిగిందని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 2014లో పిఠాపురం పట్టణంలో శ్రీ సత్య శివాని చిట్ ఫండ్ కంపెనీని పేరుతో కుర్ర సత్యనారాయణ, పక్కుర్తి వరహాల రావు మరియు లోకారెడ్డి భాస్కర్రావులు అను వ్యక్తులు కంపెనీని మొదలుపెట్టి, ఖాతాదారులను/ చీటీదారులను సభ్యులుగా రూ. 5 లక్షలు, రూ.10 లక్షలు, రూ. 20 లక్షలు చీటీలలో చేర్చుకుని చీటీల వ్యాపారం నిర్వహించే వారన్నారు. కాగా 2023 సంవత్సరంలో సుమారు 94 మంది ఖాతాదారులకు చీటీలు పాడుకున్నా డబ్బులు చెల్లించకకుండా మోసం చేయడంతో... సదరు ఖాతాదారులు అసిస్టెంట్ జిల్లా రీజిస్ట్రార్ ఏ. సునంద దృష్టికి తీసుకుని వెళ్లగా... ప్రాథమిక విచారణ అనంతరం వారి రిపోర్టు ఆధారంగా ది 29 నవంబర్ 2024 న పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఉత్తర్వుల మేరకు దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పరిశీలించి సుమారు 94 మంది ఖాతాదారుల బాధితులుగా గుర్తించి సదరు చిట్ ఫండ్ కంపెనీ వారు సుమారు రూ. 2,39,00,000/- (రెండు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల రూపాయలు) చెల్లించవలసి ఉండగా, సదరు సొమ్మును చెల్లించకుండా... అవకతవకలకు పాల్పడి ఖాతాదారులను మోసం చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. దర్యాప్తులో భాగంగా కొర్రా సత్యనారాయణ మరియు లోకారెడ్డి భాస్కరరావులను ది. 2 సెప్టెంబర్ 2025 వ తేదీన అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఇంకా మరి కొందరు ముద్దాయిలను అరెస్టు చేయవలసి ఉందన్నారు.

## పెద్దాపురంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

**- పాల్గొన్న అధికారులు**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం బుధవారం ఎడిఎ ఎన్.దైవకుమార్, ఏఓ కె.సంజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ దైవకుమార్ మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టాలని అలాగే ఎలుకలను సేద్య, యాంత్రిక పద్ధతులు, జీవ పద్ధతుల ద్వారా మరియు రసాయన పద్ధతుల ద్వారా నివారించవచ్చునని అలాగే బ్రోమో డయోలిన్ అనే మందును రెండు పాళ్ళు నూనె, 96 గ్రా.ల నూకను కలిపి ముందుగానే పొలాల్లో ఉన్న సజీవ బొరియలను గమనించి, బ్రోమోడయాలిన్ మందులు పెట్టాలని ఆయన సూచించారు. దీనిలో భాగంగా గ్రామంలోని రైతులకు నూక మరియు నూనె కలిపిన మందులను అందజేశారు. అలాగే పొలంలో రైతులకు ఎలుకల మందు పెట్టే విధానాన్ని వివరించడం జరిగింది. ఆర్.బి.కొత్తూరు గ్రామంలో వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్, టిడిపి నాయకులు నూనె రామారావు, ఏఇఓ ప్రసాద్, సొసైటి సభ్యులు నల్లల శ్రీను, గ్రామంలో ఉన్న రైతులకు విషపు ఎరను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ ఉద్యానవన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 4వ తేదీ గురువారం మరియు 5 వ తేదీ శుక్రవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు 11 కె.వి తీపర్రు ఫీడర్ పై ఆర్డీ ఎస్ఎస్ పనులలో భాగంగా అజ్జరం గ్రామమునకు 24 గంటల విద్యుత్ నిమిత్తం 33/ 11 కెవి పెరవలి సబ్స్టేషన్ పరిధిలో గల అజ్జరం , వెంకటరాయపురం ,సీతారాంపురం మరియు పరిసర గ్రామములకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. వ్యవసాయ విద్యుత్ ఉదయం 05:00 గంటల నుండి 09:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 01:00 నుండి సాయంత్రం 06:00 గంటలవరుకు ఇవ్వబడును.కావున గృహ మరియు వాణిజ్య విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్స్ ఎన్. నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో కోరారు.

## రాజవొమ్మంగిలో

## ఉచిత బస్సు ప్రయాణ విజయోత్సవ ర్యాలీ

**- భారీ స్థాయిలో మహిళలు**
**- ఇచ్చిన హామీలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం**
**- ఎమ్మెల్యే శిరీష భాస్కర్**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైనదిని ఈ సందర్భంగారాజవొమ్మంగి లో ఎమ్మెల్యే శిరీష భాస్కర్ఆధ్వర్యంలో మహిళలు వేల సంఖ్యలో విజయోత్సవ ర్యాలీ లో పాల్గన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణనుండి యూనియన్ బ్యాంక్ వర్క్ మహిళలు ఆనందోత్సవాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆరుకు ఆరు నెరవేర్చి సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసింది అన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. అలానే రంప చోడవరం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు బాటలో నడుస్తున్నామని,సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయ ని ఎమ్మెల్యే శిరీషభాస్కర్ అన్నారు. భారీ స్థాయిలో మహిళలు,కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ఆదిత్య యూనివర్శిటీ సి.ఎస్.ఇ విద్యార్థులు పారిశ్రామిక సందర్శన




గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య యూనివర్శిటీకి చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం బి.టెక్ రెండవ సంవత్సరం విద్యార్థులు కాకినాడలోని క్రిఫీ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లి॥ ను పారిశ్రామిక సందర్శన చేశారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులు పరిశ్రమలో అనుసరిస్తున్న తాజా సాఫ్ట్‌వేర్ సాంకేతికతలు, ఆధునిక సాధనాలు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి విధానాలపై అవగాహన పొందారు. అదే విధంగా ఐటీ సంస్థల సంస్థాగత నిర్మాణం, రియల్ టైం పని విధానాలు, అవసరమైన నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు మరియు కెరీర్ అవకాశాలు వంటి అంశాలపై పరిశ్రమ నిపుణులు వివరణ ఇచ్చారు. విద్యార్థులు ఈ సందర్శన ద్వారా పరిశ్రమలో అనుసరించే ప్రాక్టికల్ పద్ధతులు, ప్రాయోగిక అనుభవంపై అవగాహనతో పాటు, భవిష్యత్తు కెరీర్ రూపకల్పనలో స్పష్టత కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రోచాన్సలర్.డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్ (ఇంజినీరింగ్ &సైన్సెస్) డా. ఏ.రమేష్ మాట్లాడుతూ "ఇలాంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థుల విజ్ఞానాన్ని విస్తరించి, వారి ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి మరియు భవిష్యత్తు కెరీర్ కోసం ఇది ఒక ముఖ్యమైన ముందడుగు "అని అభిప్రాయ పడ్డారు. అలాగే ఈ పారిశ్రామిక సందర్శన ఎంతో విజ్ఞాన ప్రదంగా, ఫలప్రదంగా ముగిసిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్శన విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ విభాగం తరఫున విభాగాధిపతి డా. టీ. సుధారాణి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇండస్ట్రియల్ విజిట్ కో–ఆర్డినేటర్ డా జాలయ్య సైకంతో పాటు విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన




పిఠాపురం, మేజర్ న్యూస్ : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పిఠాపురం మండలంలోని 23 గ్రామాలలో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన బ్రోమోడయోలిన్ మందును ఎకరాకు 480 గ్రా నూకలు, 10 గ్రా మందు,10గ్రా నూనె కలిపి ఐదు నుంచి పది గ్రాములు పొట్లాలుగా తయారుచేసి రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ మందును తిన్న ఎలుకలు దాహం వేసి సాధారణంగా ఐదు నుంచి ఆరు రోజులలో చనిపోతాయని, వ్యవసాయ శాఖ ద్వారా 85 కిలోల బ్రోమోడయోలిన్ మందును ఉచితంగా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఫక్రుద్దీన్ పాలెం, పి.రాయవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, మండల వ్యవసాయ అధికారి వైవి గంగాధర్ లు పాల్గొని వరి పొలాల్లో ఎలుకలు వలన జరిగే నష్టాలను రైతులకు వివరించివాటి నివారణ కొరకు సాగు, యాంత్రిక, జీవ, రసాయన పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

## ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "పోతంశెట్టి రాజశేఖర్ రెడ్డి"కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల హెచ్ & బి ఎస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న "పోతంశెట్టి రాజశేఖర్ రెడ్డి " గుజరాత్‌లో గల అహ్మదాబాద్ సబర్మతి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ మరియు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. అంజు దహియా నేతృత్వంలో రాజశేఖర్ రెడ్డి సమర్పించిన "థీసిస్ శీర్షిక" ఇండియన్ సొసైటీ యాజ్ పోర్ట్రయిడ్ ఇన్ ది ఫిక్షన్ ఆఫ్ రూత్ ప్రవర్ జబ్ వాలా" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా.పోతంశెట్టి రాజశేఖర్ రెడ్డి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, హెచ్ & బి ఎస్ విభాగాధిపతులు మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది డా."పోతంశెట్టి రాజశేఖర్ రెడ్డి "కు అభినందనలు తెలిపారు.

# అన్నవరప్పాడులో ఆద్య సీఫుడ్స్ అక్రమాలపై ఆర్డీవో విచారణ

- ఫ్యాక్టరీ వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని గ్రామస్తుల గగ్గోలు
- మురుగునీరు పోవడానికి అడ్డంకిగా ఉన్న తూరలపై ఫిర్యాదు

పెరవలి, మేజర్ న్యూస్ : అన్నవరప్పాడు గ్రామంలో జాతీయ రహదారి నుండి నక్కల కాల్వకు వెళ్లే పెద్దపుంతను చేర్చి నక్కల కాలువ సమీపంలో సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో ఆద్య సీ ఫుడ్స్ కంపెనీ నెలకొల్పారు. ఈ ఆద్య సీ ఫుడ్స్ ఫ్యాక్టరీ విడిచి పెట్టే వ్యర్థాలు వలన భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం వేసిన తూరలు వల్ల మురుగు నీరు నిలిచిపోయి తమ చేలు పాడు అవుతున్నాయని కొద్దిమంది స్థానిక యువకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్థానిక అధికారులు గతంలో ఫ్యాక్టరీ పరిసరాలు వద్దకు వచ్చి ఎంక్వయిరీ చేసి అంత సక్రమంగా ఉన్నట్టు రిపోర్టులు ఇవ్వడంతో గ్రామంలోని కొద్ది మంది యువకులు ఉన్నతాధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. దీంతో సెప్టెంబర్ 3 వ తేదీ బుధవారం కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నవరపాడు గ్రామానికి వచ్చి ఆధ్యాసీఫుడ్ ఫ్యాక్టరీ పరిసరాలను పరిశీలించి కంపెనీ వల్ల



పర్యావరణానికి కలిగే నష్టాన్ని అంచనా వేయమని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు సిఫార్సు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిచ్చిన నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల తాసిల్దార్ కే.నిరంజన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని, వీఆర్వో శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో కళాశాలకు చేయూత



అనపర్తి. మేజర్ న్యూస్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ 7వ అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో అనపర్తి శివారు కొత్తూరు గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ కళాశాలకు విద్యార్థుల కోసం, కళాశాల అవసరాలను గుర్తించి కళాశాలకు ఇన్వెటర్, సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు చదువుకు ఉపయోగపడే జెఈఈ, నీట్‌కు సంబంధించిన పుస్తకాలను కళాశాలకు అందజేశారు. కళాశాల అవసరాలను గుర్తించి, కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ రోజున ఎస్ బి ఐ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో అందించిన సహకారం అభినంద నీయమని కళాశాల ప్రిన్సిపాల్ రాజు అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ యూనియన్ తరపున రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యూనియన్ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉంటూ యూనియన్ అభివృద్ధికి కూడా సహకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డీజిఎస్ పాపారావు, జనరల్ సెక్రటరీ కె చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పేరి శాస్త్రి, ఎ జీఎస్ చంద్రశేఖర్, ఆర్ ఎస్ అప్పారావు, స్థానిక సెక్రటరీ రాజశేఖర్, మణికంఠ, ఎస్‌బిఐ మేనేజర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న డాక్యుమెంట్స్ అందజేత

- అందజేసిన వ్యక్తిని అభినందించిన సిఐ విజయ్‌శంకర్




పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం సిఐ విజయ్‌శంకర్ బుధవారం దస్తావేజులు పోగొట్టుకున్న పలివెల శ్రీనివాస్‌కు దస్తావేజుల డాక్యుమెంట్స్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ విజయ్‌శంకర్ తెలుపుతూ ఏలేశ్వరం మండలం, సి.రాయవరంకు చెందిన పలివెల శ్రీనివాస్ ఈ నెల 1వ తేదిన ఏలేశ్వరం నుండి కాకినాడకు ఆర్టీసి బస్‌లో ప్రయాణిస్తుండగా, తనకు సంబంధించిన రైతు నేస్తం, పొలం దస్తావేజులు, ఖాళీ బ్యాంక్ చెక్ బుక్ పోగొట్టుకొవడంతో పెద్దాపురం పోలీస్‌స్టేషన్‌కు బాధితుడు తెలియపరచగా, సిఐ విజయ్‌శంకర్ తక్షణం స్పందించి ఎంక్వైరీ చేసి పెద్దాపురంకు చెందిన ఆలపు ధర్మరాజు అనే వ్యక్తికి డాక్యుమెంట్స్ దొరికాయనే విషయం తెలుసుకుని ఆ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి సిఐ విజయ్‌శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్స్ అందజేసిన వ్యక్తిని మెచ్చుకుని రూ వెయ్యి రూపాయలు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ఎటపాక, మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలో అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. వినాయక ప్రతిమ ప్రతిష్టించిన ప్రతిచోట అన్నదాన కార్యక్రమం తప్పనిసరిగా ఏర్పాటు చేస్తారు. గణపతి ప్రతిమలను నిమజ్జనానికి ముందుగా మూడు రోజులు, ఐదు రోజులలోపే అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్ సెంటర్‌లో సుమారు 1500మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంచే శ్రీ సత్య ప్రమోద స్మారక రజిత కాయిన్ విడుదల






**కాకినాడ, మేజర్ న్యూస్ :** మధ్వ పరంపరలోని శ్రీ ఉత్తరాది మఠ పీఠాధిపతులు శ్రీ సత్య ప్రమోద తీర్థ స్వామీజీ (1918–2025) 108వ జన్మదినోత్సవ సంస్మరణార్థం కేంద్ర ప్రభుత్వం 108 రూపాయలు విలువచేసే వెండి నాణాన్ని విడుదల చేసింది. శ్రీ సత్య ప్రమోద తీర్థ కరకమల సంజాతులు ప్రస్తుత ఉత్తరాది మఠ పీఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ 30వ చాతుర్మాస్య సమారంభం భాగ్యనగరంలో వైభవోపేతంగా జరుగుతోంది. ఈ సందర్భంగా స్వామీజీ సువర్ణ కరకములచే గురువుల స్మారక వెండి నాణాన్ని ఆవిష్కరించారు. భాగ్యనగర ఉత్తరాది మఠంలో జరిగిన శ్రీ సత్య ప్రమోద తీర్థ వెండి కాయిన్ విడుదల సభలో దేశంలో ఉన్న ప్రముఖ వ్యక్తులు, భక్తులు, సుధా పండితులు, పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి, గౌరవ అతిధులుగా కర్ణాటక విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్, బ్రహ్మోస్ ఏరో స్పేస్ సీఈఓ మరియు ఎండి డాక్టర్ జయతీర్థ జోషి పాల్గొన్నారు. తొలుత స్వాగత ఉపన్యాసాన్ని సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్ ఇస్తూ శ్రీ సత్య ప్రమోద తీర్థ స్వామీజీ గురించి, వారు చేసిన సేవలను గురించి తెలియజేశారు. వారి 108వ జన్మదిన సంస్మరణార్థం కేంద్ర ప్రభుత్వం ఇటువంటి వెండి కాయిన్ విడుదల చేయడం ఆధ్యాత్మిక మరియు స్వామీజీల ప్రపంచంలోనే అద్భుతమైనదిగా పలువురు కీర్తించారు. దేశ విభజన సమయంలో హిందూ ధర్మాన్ని సనాతన సంస్కృతిని మరియు వేద పరంపరను రక్షించడమే కాక వాటిని అభివృద్ధి చేయడంలో ఏనాడు స్వామీజీ వెనుకడుగు వేయని వ్యక్తి శ్రీ సత్య ప్రమోద తీర్థ స్వామీజీ. భారతీయ తత్వశాస్త్రంలో అన్ని విభాగాలపై మేరు పర్వతంలా పాండిత్యాన్ని సాధించారు. విశేషమైన ద్వైత దర్శన, వాద మండన, పాఠ ప్రవచన, గ్రంథ రచన, ప్రాచీన హస్తప్రతుల సంగ్రహించడమే కాక వాటిపై సంసోదన (పరిశోధన), అపూర్వమైన గ్రంథాల ఆవిష్కరణ వంటి కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రీ సత్య ప్రమోదతీర్థ స్వామిజి అగ్రగామిగా నిలిచారు. దేశ విభజన కష్ట సమయంలో గోహత్య నిషేధించే విషయంలో ముందుండి నడిపించి వాటిని రక్షించారు. వందలాదిమంది బీద కుటుంబాలను ఆదుకోవడమే కాక ఉచితంగా ఉపనయనాలు, వివాహాది కార్యక్రమాలు జరిపించారు. జయ సత్య ప్రమోద నిధిని ఏర్పాటు చేసి వేద విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు. శ్రీ జయతీర్థ విద్యాపీఠాన్ని స్థాపించి భారతీయ తత్వశాస్త్రాన్ని మరియు మధ్వ మతానికి పూర్వవైభవం తీసుకురావడానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి సత్య ప్రమోద్ తీర్థ స్వామీజీ. కార్యక్రమంలో శ్రీ జయతీర్థ విద్యాపీఠ కులపతి సుధా పండితులు రంగాచార్ గుత్తల్, ప్రిన్సిపాల్ సుధా పండితులు సత్య ధ్యానా ఆచార్ కట్టి, ఉత్తరాది మఠ కార్యనిర్వహణాధికారి సుధా పండితులు విద్యాధీశాచార్ గుత్తల్, దివాన్ సుధా పండితులు శశి ఆచార్, ఉత్తరాది మఠాధికారి జయతీర్థ ఆచార్ పగడాల, పండిత ముక్కుంది శ్రీకాంత్ ఆచార్య, సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్‌తో పాటు అధిక సంఖ్యలో పండితులు, భక్తులు, శిష్యులు పాల్గొన్నారు.



# కన్నబాబుని పరామర్శించిన బాదం బాలకృష్ణ

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ చైర్మన్ బాదం బాలకృష్ణ, జనసేన నాయకులు చిక్కాల సుబ్బారావు, వైసిపి నాయకులు నందిపాటి అజయ్ తదితర రాజకీయ ప్రముఖులు బుధవారం కన్నబాబు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, మాజీ మంత్రి కన్నబాబును, ఆయన సోదరుడు కళ్యాణ్ కృష్ణను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితోనూ సరదాగా ఆప్యాయంగా పలకరించె పెద్దాయన లేకపోవడం బాధాకరమన్నారు.

# మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం!





**– జిల్లా కలెక్టర్ హామీతో ఆందోళన విరమణ**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కాలువలో మృతి చెందిన గిరిజన విద్యార్థి వివేకానంద రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న గిరిజనులు జిల్లా కలెక్టర్ హామీతో బుధవారం ఆందోళన విరమించారు. తోటి విద్యార్థులతో కలిసి కాలువకు స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో మృతి చెందిన గిరిజన విద్యార్థి వివేకానంద రెడ్డి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు ఏ.ఎస్.ఆర్. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హామీ ఇవ్వడంతో ఆసుపత్రి వద్ద గిరిజనులు ఆందోళన విరమించారు. రంపచోడవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలో చదువుతున్న విండెల వివేకానంద రెడ్డి గత శనివారం నాడు ప్రమాదవశాత్తు సీతపల్లి వాగులో పడి మృతి చెందడంతో ఆదివాసి సంఘాలు, హ్యూమన్ రైట్స్ వాచ్ ఆధ్వర్యంలో గిరిజనులు గత మూడు రోజులుగా ఆందోళన కొనసాగించారు. మృతిని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించేది లేదని మృతదేహానికి పోస్టుమార్టం జరగకుండా ఆసుపత్రి వద్ద బైఠాయించారు. రంపచోడవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతూ మరణించిన విద్యార్థి వివేకానంద రెడ్డి మృతదేహం గత మూడు రోజులుగా రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉండడం, స్థానిక ఐటిడిఏ పిఓ, గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ బాధ్యత తీసుకుపోవడం వలన గిరిజన సంఘాలు, రైతు కూలీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది. అయినప్పటికీ ఐటీడీఏ పీవో కనీసం ఆస్పత్రికి వచ్చి పరామర్శించిన దాఖలాలు లేకపోవడం, ఆసుపత్రికి వచ్చిన గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ బాధ్యతారహితంగా ప్రవరి ్తంచినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆదివాసీ చైతన్య వేదిక అధ్యక్షులు వెదుర్ల లచ్చిరెడ్డి బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడటం జరిగింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ మృతి చెందిన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వటానికి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ చొరవతో గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న గిరిజనులు ఆందోళన విరమించారు. సమస్య పరిష్కరించిన జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వెదుర్ల లచ్చిరెడ్డి గిరిజన చైతన్య వేదిక, పల్లాల లచ్చిరెడ్డి ఏఐకేఎంఎస్, పల్లాల అనసూయ, సాధల చిలకమ్మ, పిఓడబ్ల్యు, బాలు అక్కిస హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు, మద్దిటి అంజిరెడ్డి భారత ఆదివాసి పార్టీ రంపచోడవరం నియోజవర్గం ఇంచార్జి, కత్రం రామదాసు దొర ఆదివాసీ విద్యార్థి సంఘం, గొర్లె ప్రణీత్ కుమార్ వాల్మీకి సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, ఐ.వి.రమణ, ఆదివాసి రైట్స్ ఫారం ప్రెసిడెంట్, ఈక నరసన్న రైతుసంఘం, నక్కల శ్రీను భారత ఆదివాసి పార్టీ పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గణపతి హెూమం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రులు సందర్భంగా ఆత్రేయపురం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో ఏకా దశి పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు వాడపల్లి పవన్ దీక్షి తులు, పెద్దింటి రవికృష్ణల ఆధ్వర్యంలో మహాగణపతి హెూమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బం దు లు తలెత్తకుండా ఆలయ మేనేజర్ గోరింట వినయ్‌కుమార్ రాజు దంపతులు పూజా కార్యక్రమంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పడమటి రాజగోపురం వద్ద భక్తుల సౌకర్యార్థం రెండు కోట్ల 50 లక్షలతో షెడ్





**శంఖవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంకి విశాఖపట్నం వాస్తవ్యులు కృష్ణంరాజు లారెన్స్ కంపెనీ వారు దేవస్థానం పడమటి రాజగోపురం వద్ద భక్తుల సౌకర్యార్థం రెండు కోట్ల 50 లక్షల రూపాయల అంచనాలతో షెడ్ నిర్వహించుటకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, శర్మ కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, వేద పండితులు, దేవస్థానం స్టేప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకె మరియు నాస్కామ్ మధ్య అవగాహన ఒప్పందం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ఇనీషియేటివ్‌ను అమలు చేసేందుకు జెఎన్‌టియుకె మరియు నాస్కామ్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) జరిగింది. ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ మరియు ఐటి ఆధ్వర్యంలోని ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ఇనీషియేటివ్‌ను జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలలు అన్నింటిలో అమలు చేయడానికి గాను జెఎన్‌టియుకె, ఐటి–ఐటిఈఎస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, నాస్కామ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుని ఎంఓయుపై సంతకాలు చేయడం జరిగింది. స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ. ఏ.కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, నాస్కామ్ డైరెక్టర్ ఉదయ శంకర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీడ్ ప్రవీణ్ కుమార్ ల సమక్షంలో ఈ ఒప్పందం అధికారికంగా ఆమోదించబడింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ప్రొఫెషనల్ నైపుణ్యాలు, వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాక్‌థాన్‌లు మరియు పరిశ్రమ లీడర్ సెషన్‌లలో కోర్సులను ఉచితంగా అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ నాస్కామ్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా విద్యార్థులను డిజిటల్ నైపుణ్యాలతో శక్తివంతం చేస్తుందని మరియు వారి పరిశ్రమ సంసిద్ధతను పెంచుతుందన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభావంతుల సమూహాన్ని నిర్మించడంలో నాస్కామ్ నిరంతర మద్దతునిస్తుందన్నారు. డిజిటల్ పరివర్తన యొక్క జాతీయ దృక్పధానికి అనుగుణంగా, విద్యారంగం మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఈ ఎంఓయు ఒక ముఖ్యమైన అడుగుగా భావించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, ప్రొ.కె.రాము, ప్రొ.జి.పద్మజారాణి, ప్రొ. ఏ.కృష్ణ మోహన్ ప్రొ. ఏ.స్వర్ణకుమారి, ప్రొ.బి.టి.కృష్ణ, ప్రొ.కె.రవీంద్ర, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావు పాల్గొన్నారు.

# ధాన్యం ప్రణాళికాబద్ధ సేకరణకు చర్యలు చేపట్టాలి

**- అధికారులకు జెసి రాహుల్ ఆదేశం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజను ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. 2025-26 ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ సన్నద్ధతలో భాగంగా అనుసరించాల్సిన విధానాలపై రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, ట్రాన్స్ పోర్ట్, సహకార, లీగల్ మెట్రాలజీ, భారత ఆహార సంస్థ అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యం సేకరణ కేంద్రాలు, సీఎంఆర్ రైస్, కనీస మద్దతు ధర, బ్యాంకు గ్యారంటీ, గోనె సంచులు, హమాలిలు వంటి అంశాలపై జేసీ.. అధికారులు, రైస్ మిల్లర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, ట్రాన్స్ పోర్ట్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఈ-క్రాప్ నమోదుకు సంబంధించి 30 శాతం పూర్తయిందని సెప్టెంబర్ నెల చివరినాటికి జిల్లాలో నూరు శాతం ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను జేసీ ఆదేశించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధర, ధాన్యం సేకరణ ప్రక్రియపై ఎప్పటినుంచే విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకు రూ. 2,89 (75 కేజీలకు రూ. 956), సాధారణ రకం క్వింటాకు రూ. 2,369 (75 కేజీలకు రూ. 948) లుగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

క్షేత్రస్థాయిలోని ధాన్యం సేకరణ ప్రక్రియ వినియోగించే వే బ్రిడ్జిలను లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. దానిని సేకరణ ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్కే) వారీగా రైస్ మిల్లులను అనుసంధానం చేసి, ఆర్ఎస్కే లలో అవసరాన్ని మేరకు గోనె సంచలనం అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు ఖరీఫ్ ధాన్యం సేకరణలో జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని జేసీ ఈ సందర్భంగా మిల్లర్ల ప్రతినిధులను కోరారు.

రైస్ మిల్లులు సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి..

**- జేసీ రాహుల్ మీనా ..**జిల్లాలో రైస్ మిల్లులు తప్పనిసరిగా సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జేసీ రాహుల్ మీనా మిల్లర్లను ఆదేశించారు. రబీ సీజన్ కు సంబంధించి కొన్ని రైస్ మిల్లులు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సీఎంఆర్ పంపిణీ డెలివరీ చేయగా, ఇంకా 9 వేల టన్నుల బియ్యం జిల్లా పౌరసరఫరాల సంస్థకు చేరాల్సి ఉందన్నారు. 23 మంది సీఎంఆర్ మిల్లర్లు ఇంకను డెలివరీ ఇవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు. రైస్ మిల్లులు ఈ సీఎంఆర్ బియ్యాన్ని ఈ నెల 10లోగా గోదాములకు చేరవేయాలని ఇందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. బాయిల్డ్ బియ్యం ఎక్కువగా ఉన్న మూడు మిల్లుల నుంచి 70 నుంచి 50 వరకు ఏసీకే (29 టన్నులు) రావాల్సి ఉందని, రోజుకు 6 ఏసీకేలు చొప్పున సర ఫరా చేయాలని ఆయన ఆదేశించారు. మిగతా 20 మిల్లుల నుంచి నిర్దేశించిన విధంగా రోజువారీ సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయాలని జేసీ సూచించారు. సమావేశంలో పెద్దాపురం ఆర్డీవోలు కె. శ్రీరమణి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం. దేవులా నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్. విజయ్ కుమార్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి. ప్రసాద్, సహకార, ట్రాన్స్ పోర్ట్, లీగల్ మెట్రాలజీ ఇతర శాఖల అధికారులు జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులు వి సూర్య ప్రకాశరావు, వి. రుద్రయ్య చౌదరి, ఎంఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ అన్న సమారాధన



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం శ్రీ దుర్గాదేవి అమ్మవారి గుడి దగ్గర కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి మండపం వద్ద శ్రీ లక్ష్మీ గణపతి మోటార్ మెకానిక్ అండ్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రీషియన్ అండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం భారీ అన్నసమారాధన జరిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం హెచ్.డి.పి.పి. కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ సంత మార్కెట్ లో కొలువైన శ్రీవరసిద్ధి విఘ్నేశ్వరస్వామి ఆలయ కమిటీ, శ్రీలక్ష్మీగణపతిమండపం కమిటీల వారు పండితుల మేరకు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఈ శనివారం గణపతులు శోభాయాత్ర సంప్రదాయ కోలాటములతో నిర్వహిస్తామని, అనంతరం గణపతులు నిమజ్జనం చేస్తామన్నారు. మిగిలిన గణపతి మండపముల నిర్వాహకులు నిబంధనలు పాటించి యువకులు, చిన్నపిల్లలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బుధవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనంద రావు లాంఛనముగా ప్రారంభించారు. డి.ఎన్. శెట్టి డి.వి. రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక భవనంను తాత్కాలికంగా తీసుకొని ఒక ఆఫీసు రూమ్‌ను, ఒక కంప్యూటర్ లాబ్ ను, మూడు క్లాస్ రూమ్స్‌ను శాసనసభ్యులు ఆనందరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కళాశాల అధ్యాపకులు డా.ఎం. బాలస్వామి ఆహ్వానం పలుకగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.నరసింహ స్వామి అధ్యక్షత వహించిన సభలో ప్రస్తుతం ఈ కళాశాలలో మూడు డిగ్రీ కోర్సులు ఉన్నాయని, అడ్మిషన్స్ ప్రారంభమ య్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి మరో మూడు కోర్సులు వస్తాయని, అనుభవం గల అధ్యాపకులు ఈ కళాశాలలో బోధిస్తున్నారని ప్రిన్సిపాల్ నరసింహ స్వామి చెప్పారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అయితాబత్తుల ఆనంద రావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఈ ప్రాంత సమస్యలు వివరించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవసరం ఎంతైనా ఉందని చెప్పినపుడు వెంటనేరిపోర్ట్ సమర్పించి కార్యరూపం దాల్చడానికి తోడ్పడ్డారని చెప్పారు. ప్రస్తుతం పేరూరు కౌశిక వంతెన సమీపం హైవే రోడ్ ప్రక్కన స్థలం సేకరించామని, రెండు కోట్ల రూపాయల నిధులు కలెక్టర్ డా.ఆర్.మహేష్ కుమార్ సహకారంతో తదితర చమురు సంస్థల నుండి సేకరించామని తెలిపారు. త్వరలోనే భవనాలకు శంకుస్థాపన చేసి వచ్చే విద్యా సంవత్సరానికి పక్కా తరగతి గదులు అందిస్తామని చెప్పారు. డీసీఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ పేరూరులో ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని చెప్పారు. ట్రేడ్ అండ్ కామర్స్ సభ్యులు కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ ఎంతో కాలం తర్వాత ఈ ప్రాంతానికి మొదటిసారిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కావడం పేద, మధ్య తరగతి విద్యార్థులు తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య పొందటానికి అవకాశం వచ్చినందుకు ఆనంద రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర నాయకులు మెట్ల రమణ బాబు, మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ అధికారి జయలక్ష్మి, పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణా దేవిద్, స్థల దాతలు దొమ్మేటి శ్యామ్ ప్రకాష్, బొర్రా ఈశ్వర రావు, మంతా ఫణి కుమార్, పేరూరు ఎంపిటిసి సభ్యులు, ఎన్.విజయ కుమారి, వైస్ ప్రిన్సిపాల్ పి.కరుణశ్రీ, అధ్యాపకులు డా.ఎం.బాలస్వామి, డా.బి.ఆశీష్ బాబు, పి.శేఖర్, సీనియర్ అసిస్టెంట్ తోట మురళీకృష్ణ, కరుణ, దుర్గా ప్రసాద్, శివ ప్రసాద్, రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈతకోట ఘటనలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**- అభిమానం హద్దు దాటరాదు**

**- నిందితులపై కఠినచర్యలు**

**- శాంతిభద్రతపై రాజీలేదు**





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మంగళవారం ఈతకోటలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జరిగిన సంఘటనలో బాధితులైన వారిని బుధవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించి ఈ ఘటనలో గాయపడిన చిన్నారిని హాస్పిటల్‌లో మరో ఇరువురు బాధితులను ఈతకోట ఆయన పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ జరిగిన సంఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. నటులపై అభిమానులు చూపించే అభిమానమనేది సమాజంలో ఆ నటులపై గౌరవాన్ని పెంచేలా ఉండాలన్నారు. సేవా కార్యక్రమాలతో సమాజంలో అభిమాన నటుల గౌరవాన్ని పెంచాలి తప్ప, ఇటువంటి దుశ్చర్య లతో వారిపై గౌరవాన్ని తగ్గించేలా ప్రవర్తించకూడదని వ్యాఖ్యానించారు. అభిమానం పేరుతో కొంతమంది ఆకతాయి పనులు చేస్తే ఆ సంఘటనలతో మొత్తం అభిమానులందరికీ చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. ఇటువంటి సంఘటనలను ఎవరూ ప్రోత్సహించరాదన్నారు. ఘటనకు పాల్పడిన ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలకు ఏ పేరుతో విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కొందరు చేసిన ఇటువంటి చర్యలకు పవన్ కళ్యాణ్‌ని, నాయకులను అపాదించడం సరికాదన్నారు.

# రోగులకు పాలు పండ్లు పంపిణీ

**- జనసేన నాయకులకు చిరు సత్కారం**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** జనసేన నేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు జనసేన పార్టీ నాయకులు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు పాతర సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రంపచోడవరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం జనసేన నాయకులకు చిరు సత్కారం అడపా శ్రీనివాస్ చేసారు. ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ రంపచోడవరం నియోజవర్గ నాయకులు చేసే సేవా కార్యక్రమాలకు నచ్చి వారికి చిరు సత్కారం చేశారు. జనసేన పార్టీ నాయకురాలు పాతర సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి, స్వీట్స్, పాలు, రొట్టెలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషెంట్లకు బ్రెడ్ ఫ్రూట్స్ పంపిణీ చేపట్టి, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కాకి స్వామి, జిల్లా కార్యదర్శి యర్రయ్య, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ తాడికొండ రాజేంద్ర, రంపచోడవరం నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంట్రాక్టర్ కుర్ర రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, మారేడుమిల్లి మండల నాయకులు దుర్గ ప్రసాద్, వై రామవరం మండల నాయకులు పుష్పరాజ్, రాజవొమ్మంగి ఎర్రం యోగేంద్ర సాయినాథ్, మారేడుమిల్లి మండల యూత్ నాయకులు బీశెట్టి సత్య, రాజవొమ్మంగి సీనియర్ నాయకుడు చీడి సీతయ్య, రంపచోడవరం సీనియర్ నాయకులు కోడే రవిబాబు, రంపచోడ వరం మాజీ సర్పంచ్ వై.నిరంజనీ దేవి, వై.రామవరం మండలం వీర మహిళ ఎర్రిపోతు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీలో ఎంతో కష్టపడి, కష్టకాలంలో పార్టీని అంటి పెట్టుకున్న వారందరినీ గౌరవంగా గుర్తించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథి శ్రీనివాస్ శాలువాలు, పూలదండలతో చిరు సత్కారం చేశారు.

# జిల్లాలో ఎరువుల సరఫరాపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ

**- ఖరీఫ్‌కు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి**
**- జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో ఖరీఫ్ 2025కు అన్ని రకముల పంటలకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎరువుల సరఫరాపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. రైతులు ఎవరికైనా ఎరువుల సమస్య ఉన్నట్లయితే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఫోన్ 83310 56509 కు తెలియచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా యురియా ఎరువు ఆగష్టు 2025 వరకు 18,061 మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరం కాగా 18,863 ఎంటిఎస్ జిల్లాకు సరఫరా చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 1114 ఎంటిఎస్ వద్ద 162 ఎంటిఎస్ రైతు సేవ కేంద్రలలో 648 మెట్రిక్ టన్నులు వెరసి 2140 మెట్రిక్ టన్నులు యురియా జిల్లాలో అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజనులో వరి పంటకు యురియా 15 కేజీల చొప్పున దమ్ములో, పిలకల దశలో మరియు చిరుపొట్ట దశలో 3 దఫాలుగా పంటకు వేయాలని, రైతులు అధిక మొత్తంలో యురియా వేసినట్లయితే మొక్క ద్రుడత్వం తగ్గి పురుగులు మరియు చీడపీడలు ముప్పు అధికంగా ఉంటుంది. అలాగే యురియా అధికంగా వాడడం వలన భూమి ఆరోగ్యం పాడవుతుందని, సూక్ష్మపోషకాల లోపం వచ్చే అవకాసం ఉంటుంది. కావున రైతులు అవసరం మేరకు ఎరువులు వాడాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. అదేవిధంగా ఈ నెల 06 వ తేదీన 1800 మెట్రిక్ టన్నులు యురియా జిల్లాకు సరఫరా చేయడం జరుగుతుంది. అదే స్టాక్‌ను జిల్లాలో గల అన్ని మండలాలకు ప్రైవేటు డీలర్లు, పిఎసిలు మరియు రైతు సేవ కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరైనా యూరియాను బ్లాకు మార్కెటింగ్ లేదా అనధికారికంగా నిల్వ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 3 షాపుల్లో 24 మెట్రిక్ టన్నులు, 9.22 లక్షల అమ్మకాలు నిలుపుదల చేసామని, ఆరు 6ఎ కేసులు నమోదు చేసి 158.8 మెట్రిక్ టన్నులు, 33.9 లక్షలు సీజ్ చేసామని తెలిపినారు. అలాగే రబీ 2025 సీజనుకు సరిపడా ఎరువులను కుడా ఇప్పటి నుండి స్టాక్స్ నిల్వ చేయడం జరుగుతుంది కాబట్టి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# తెదేపా హయాంలోనే గ్రామాల అభివృద్ధి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తెదేపా హయాంలోనే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నాయని కూటమి నాయకులు వాడపల్లి ఆలయానికి కాబోయే చైర్మన్ ముదునూరు వెంకటరాజు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామభద్ర రాజు, సర్పంచ్ గెద్దం సుధా రాజు లు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల నుండి బండారు కాలనీకి వెళ్లే ప్రజలు ఆ వీధి ప్రజలు ఎన్నో బాధలు పడుతున్నామని ఆయన ఆయన దృష్టికి తీసుకువెళ్లగా అభివృద్ధికి నోచుకోని పోస్ట్ ఆఫీస్ వీధి సిమెంట్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేసేందుకు పూనుకున్నారు. రోడ్డు ఆక్రమణలకు గురికావడంతో అందరితో మాట్లాడి ఆక్రమణలు తొలగించి రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఆత్రేయపురం గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఉచిత బస్సు మహిళలకు ఒక వరంలా మారిందన్నారు.

## శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం వేమన రెడ్డి కళ్యాణ మండపంలో మన సమీప ప్రాంతాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని ముందుగా సంస్థను నడిపిస్తున్న వారిని సన్మానించి అనంతరం కాకినాడ జిల్లా కరప మండలం వేములవాడ గ్రామానికి చెందిన గుత్తుల శివకృష్ణ అనే వ్యక్తికి తలలో రక్తం గడ్డ కట్టి ఆపరేషన్ జరిగి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న అనారోగ్య బాధితునికి బుధవారం 11,500 రూపాయల చెక్కును సంస్థ ద్వారా జగ్గిరెడ్డి అందించారు. అనంతరం 50 మంది నిరుపేద వృద్ధులకు ఒక్కొక్కరికి దాదాపు 1500 రూపాయలు విలువగల నిత్యవసర కిరాణా సరుకులు, చీరలు, పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ అన్నపూర్ణ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలి

**- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యాలి**
**- కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలి**
**- ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జోగారావు**



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని బుధవారం ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ కమిటి సమావేశం డివిజన్ ప్రచార కార్యదర్శి పాయం సుధారాణి ఆధ్వర్యంలో చింతూరు డిప్యూటీ ఆఫీసు నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు పాల్గొని మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఎక్కువ మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారన్నారు. వీళ్ళు 10 నుండి 15 సంవత్సరాలుగా పని చేస్తూనే ఉన్నారని, సర్వీస్ పెరుగుతుంది కాని జీతం మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాల్సి ఉండగా వారిని రెగ్యులర్ చెయ్యకుండా కాలం వెల్లదీస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారన్నారు. కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తూ చాలా మంది చనిపోయారని గుర్తు చేశారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు రాలేదని అన్నారు. నిన్నగాక మొన్న కూడా రంపచోడవరం డివిజన్ కాంట్రాక్ట్ ఉద్యోగి మరణించడం జరిగిందని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌గా ఉండి 10 నుండి 15 సంవత్సరాలు సేవలు అందించి మరణించిన వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజ నాలు లభించలేకపోవడం అంటే ప్రభుత్వం వారి శ్రమను దోచుకోవడమే అని, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ రెగ్యులర్ కావాలి అన్నా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెరగాలి అన్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరు కలసి ఐక్య ంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఏజెన్సీలో ఎక్కువ మంది కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగులు ఉన్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు త్వరలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తా మని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఫార్మసీ ఆఫీ సర్లు మరియు నాలుగు మండలాల ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బెండపూడి వాస్తవ్యులు ఎం.అన్నపూర్ణ రూ.1,00,000లు విరాళమును దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో సెప్టెంబర్ 7వ తేదీన ఎం.సూర్య వెంకట వినాయకుడు పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను చైర్మన్ రోహిత్ అభినందించారు.

## ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మానవతా విలువలపై అవగాహన కార్యక్రమం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో డా॥ డి.యస్.వి.శ్యామలచే మానవతా విలువలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో మానవతా విలువలు లోపించటం వలన వివిధ రకాల అవాంఛితసంఘటనలుచోటుచేసుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. నిబద్ధత, మంచి చెడు ఆలోచించేతత్త్వం, కోల్పోవటం వలన యువత తమ నిర్దేశ లక్ష్యాలను సాధించలేక పోతున్నారని అన్నారు. అలాంటి ఆ రోజుల్లో సత్యసాయి సేవా సమితి వారు విద్యార్థునీలకు 'ఽతీఖఅంటశీతీఎ ఎశీబతీంవశ్రీటశ్, శ్ తీఖఅంటశీతీఎ షశీతీశ్రీ౧.' అనే అంశంపై వ్యాసరచన పోటిలను నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యసాయి సేవా సమితి డా॥ డి.యన్.వి.శ్యామల మాట్లాడుతూ విద్యార్థినులకు వ్యక్తిత్వం, ప్రేమ, దయ, కరుణ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా మనలో వుండే నిజమైన ఆత్మజ్ఞానాన్ని కనిపెట్టి నిబద్ధతగా వ్యవహరించాలని అన్నారు. మార్పు మనతో మొదలై మన కుటుంబం, ఊరు, రాష్ట్రం, దేశం వైపు మార్పుకి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లా తెలుగు యువత అధ్యక్షులు సతీష్‌రాజును పరామర్శించిన మంత్రి సుభాష్



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఇటీవల ఆలమూరు మండలంలో జరిగిన రైతు సంబర సభలో ప్రమాదవశాత్తు గాయపడి, కాకినాడ వినోదయ హాస్పిటల్‌లో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి వెంకట సత్యనారాయణరాజు (సతీష్ రాజు)ను రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి శభాష్ బుధవారం రావులపాలెంలో అయన స్వగృహంలో పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పార్టీకి, ప్రజా సేవకు ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ప్రజలకు అండగా నిలవాలని కోరుకున్నారు. ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కార్మిక శాఖామాత్యులు హామీ ఇచ్చారు.